
# భీమారావుకి బి.పి. వచ్చింది

లక్ష్మీశ్రీనివాసన్



భీమారావు కోసం ఎదురు చూస్తోంది సుబ్బలక్ష్మి...

తనమీది కోపంతో విసురుగా బయటి కెళ్ళిన మనిషి – రెండు గంటలు గడిచి పోయినా ఇంటికి రాలేదు.... వెళ్తూ వెళ్తూ ఎనిమిదేళ్ళ వెంకటేశుని కూడా వెంట తీసుకు పోయాడు. ఏం మనిషో ఏమిటో ... ఎందుకు రాలేదో ఏమిటో ...

అంత టైమయినా అతను రానందుకు సుబ్బలక్ష్మికో పక్క ఆత్రంగా వుంది. మరో ప్రక్క ఆనాటి భర్త ప్రవర్తనకు బాధగానూ వుంది...

సుబ్బలక్ష్మి, భీమారావులు దంపతులై పదేళ్ళయ్యింది. అప్పట్నుంచీ సంసారం బాధ్యత అంతా సుబ్బలక్ష్మిదే.... ఏదో చిన్న ఫరమ్‌లో ఉద్యోగం చేస్తున్న భీమారావు– వచ్చిన జీతం భార్యకు తెచ్చివ్వడం వరకే తప్ప ఇంటి గొడవెప్పుడూ పట్టించుకోలేదు. తన కాళీ సమయాల్ని సస్పెన్స్, థ్రిల్లర్ నవలలు చదవడాని కంకితం చేసేసి – ఆఖరకు కాయగూరలు తెచ్చుకునే పని కూడా సుబ్బలక్ష్మికే అప్పగించేశాడు.

తనకొచ్చే కొద్దిపాటి ఆదాయంతో గుట్టుగా సంసారం నడుపుకొస్తున్న భార్య మీద ప్రగాఢమైన ప్రేమ, అపారమైన నమ్మకం వున్నాయతడికి.

అలాంటి భీమారావారోజు సుబ్బలక్ష్మిని అనుమానించి అనరాని మాటలన్నీ అన్నాడు. అందుక్కారణం – తెచ్చిన జీతం తెచ్చినట్టు తనిచ్చేస్తున్నా గత అయిదారు నెలల్నుంచి సరిపోవడం లేదని సణుక్కోవడం – నెలకో యాభై – అరవై రూపాయల వరకూ అప్పు చేస్తున్నానని చెప్పడం మొదలు పెట్టింది సుబ్బలక్ష్మి. ఎప్పటికప్పుడు వినీ విననట్టుగా వూరుకుంటున్న భీమారావుకి – యథాప్రకారం ఆ నెలకూడా యాభై అప్పు తెచ్చాననీ, తెచ్చిన యాభైతో అప్పు మొత్తం ఆరువందలైందనీ సుబ్బలక్ష్మి చెప్పడంతో వెర్రికోపం వచ్చేసింది... ఇక వెనక ముందు లాలోచించకుండా, "నువ్వొత్త దుబారా మనిషివి. అనవసరపు ఖర్చులన్నీ పెట్టి నన్ను అప్పుల పాల్జేసేస్తున్నావ"ని మండిపడ్డాడు.

సుబ్బలక్ష్మి వూరుకుంటే ఏమౌనోగాని వూరుకోలేదు... "మీరిస్తున్న డబ్బు చాలకపోతే నేనేం చెయ్యను... నగానట్రల మాటిలా వున్నా మిమ్మల్ని పెళ్ళి చేసుకున్న పుణ్యానికి ఆనాటి నుంచి ఈనాటి వరకూ మంచి చీర కొనుక్కొని ఎరగను... నలుగురిలా సరదాగా సినిమాకెళ్ళి ఎరగను...." అంటూ తనూ ఇంతెత్తున ఎగిరిపడింది.

దాంతో మరింత రెచ్చిపోయి, ఇష్టమొచ్చినట్టు భార్యను తిట్టి, "నువ్వు దొరకని దొంగవి! నా సొమ్మంతా మీ అమ్మగారికి దోచి పెడుతున్నావు. ఇకనుంచి నీ పెత్తనం పనిచెయ్యదు!.... నేనే బజారుకెళ్ళి అన్నీ తెచ్చి నీ ముఖాన కొడతాను!" అని

భార్య చేతిలో వున్న యాభై నోటు లాక్కొని - ముందుకు తూలి పడబోయి నిలదొక్కుకొని - వెంకటేశుని చేతి సంచీ పట్టుకు తన వెంట రమ్మని చెప్పి, చరచరా బయటి కెళ్ళిపోయాడు భీమారావు

అదిగో, ఆ క్షణం నుంచే సుబ్బలక్ష్మి బాధపడి పోతూంది ఆమె తల్లి, అన్నగారు అవూళ్ళో వున్న మాట నిజమేగాని - వాళ్ళకు దోచి పెడుతున్నావన్న భీమారావు మాట మాత్రం శుద్ధ అబద్ధం! తనెంత పొదుపుగా సంసారం నడుపుకొస్తుందో తెలిసీ - భీమారావన్న వాడి బాణాల్లాంటి మాటల్నామె మర్చిపోవాలన్నా మర్చిపోలేక పోతోంది

బాదతో, ఆతృతతో సుబ్బలక్ష్మి అలా ఎదురు చూస్తూండగానే మరో అరగంట గడిచి పోయింది అప్పుడు కనిపించాడు అల్లంత దూరంలో - పరిగెత్తు కొస్తున్న వెంకటేశు వాడి చేతిలో సంచీగించి ఏం లేదు వాడి వెనుక గాని - ముందుగాని భీమారావొస్తున్న జాడలేదు

'ఏమైంది? వాడొక్కడే వస్తున్నాడేమిటి?' అని సుబ్బలక్ష్మి అనుకుంటూండగానే - పరుగు పందెంలో పాల్గొన్న వాడిలా దూసుకొచ్చిన వెంకటేశు, అమ్మా అమ్మా నాన్న అకస్మాత్తుగా పడిపోయారు మాట్లాడ్డం లేదు అక్కడి వాళ్ళిద్దరు కలిసి మెయిన్ రోడ్‌లో వున్న శాస్త్రిగారి ఆసుపత్రిలో నాన్నను చేర్చారు' అన్నాడు ఆయాసంతో రొప్పుతూ

సుబ్బలక్ష్మి గుండె గుబేల్ మంది ఆమెకు లోకమంతా చీకటై పోయినట్టు - భూమి గిర్రున తిరిగి పోతున్నట్టు అనిపించింది ఎగదన్ను కొస్తున్న దుఃఖాన్ని దిగమింగే ప్రయత్నం చేస్తూ ఎలాగో తలుపు తాళం వేసి వేంకటేశుతో బాటు రోడ్డు మీదికొచ్చింది అటుగా పోతున్న ఖాళీ రిక్షాను పిల్చి, మెయిన్ రోడ్‌లో వున్న శాస్త్రిగారి ఆస్పత్రికి తొందరగా పోనివ్వమని చెప్పి రిక్షాలో కూర్చొంది

జరిగినదంతా ఓ పీడకలలా అనిపించ సాగిందామెకు... ఇలా జరగడానికి కారణం తనేనేమో... ఆవేశంలో భర్త ఏహో అన్నంతలో తనెందు కావేశపడాలి? తనలా ఆవేశ పడినందుకే- అతడి ఆవేశం మరింత అధికమై మనిషి నిలువెల్లా వూగిపోయాడు. అసలు ఇంటిదగ్గరే పడిపోతా డనుకుంది తను. ఇప్పుడెలా వుంటుందో... ఏమో . 'ఏడుకొండల వాడా! వెంకటరమణా! నీ కొండ-కొస్తాం తండ్రీ.. నా భర్తను కాపాడు.. నా పసుపు కుంకుమలు నిలబెట్టు!!...' అని ఏడుకొండల వాడికి మొక్కుకొని - ఆ వెంటనే 'ఎంతపని చేశాను. పాపిష్టిదాన్ని, పాపిష్టి దాన్ని.. ' అంటూ తనను తాను తిట్టుకోసాగింది. ఆమెకు తెలియకుండానే కళ్ళ వెంబడి నీళ్ళు జలజల క్రిందికి రాలిపోతున్నాయి

రిక్షా కొంతదూరం వెళ్ళే సరికి - ఏదో పనిమీద సైకిలు తొక్కుకుంటూ వస్తున్న సుబ్బలక్ష్మి అన్న అప్పారావు - పవిట చెంగుతో కళ్ళొత్తుకుంటూ రిక్షాలో కూర్చున్న చెల్లెల్ని - మేనల్లుణ్ణి చూసి, సడెన్ బ్రేక్‌తో సైకిలాపి, ఏమైందమ్మా!.. ఎక్కడి కెళుతున్నారు?" అన్నాడు ఆందోళనగా

దేవుడు పంపినట్టు ఎదురొచ్చిన అన్నగార్ని చూసి, దుఃఖంతో పూడుకుపోయిన కంఠంతో తన భర్త సంగతి చెప్పింది సుబ్బలక్ష్మి ఆ వార్త వింటూనే అప్పారావు అదిరిపడ్డాడు అనుకోకుండా చెల్లెలి కలాంటి కష్టం వచ్చినందుకు మధన పడుతూ సైకిలు వెనక్కి తిప్పి రిక్షాననుసరించాడు

* * * *

ఇరవై నిమిషాల తర్వాత రిక్షా శాస్త్రిగారి ఆసుపత్రి ముందాగింది

రిక్షా దిగుతూనే తల్లిని, మేనమామను తండ్రి వున్న గదిలోకి తీసుకెళ్ళాడు వెంకటేశు వాళ్ళా గదిలో అడుగు పెట్టిన సమయానికి డాక్టర్‌గారు భీమారావుకి బి పి చూస్తున్నారు ఆయన దగ్గరే కాంపౌండర్‌తో బాటు - మీసాలు పెంచుకున్న మరొకతను కూడా చేతులు కట్టుకొని నిలబడి వున్నాడు

స్పృహలేకుండా బెడ్ మీద పడున్న భీమారావును చూస్తూనే ఘొల్లుమంది సుబ్బలక్ష్మి

ఏడవకండమ్మా ఏడవకండి ఈయన మీకేమవుతారు? ఆప్యాయంగా అడిగారు డాక్టర్ గారు

ఆయన మా శ్రీవారండి! ఏడుస్తూనే చెప్పింది సుబ్బలక్ష్మి

వూరుకోండమ్మా ఏం బయం లేదూరుకోండి మీ వారికి హై బి పి వచ్చింది ఇప్పుడు కొంతవరకు కంట్రోలైంది లెండి! కొన్నేపట్లో పూర్తిగా సర్దుకోవచ్చు మీరేం కంగారుపడాల్సిన పనిలేదు గాని మందులు మాత్రం క్రమం తప్పకుండా వాడాలి నేను మళ్ళీ వచ్చి చూసి మందులు వ్రాసిస్తాను మీరు ధైర్యంగా వుండండి' అని చెప్పిన - కాంపౌండర్ని వెంట బెట్టుకొని ప్రక్క రూమ్‌లో కెళ్ళారు డాక్టరుగారు

'బి ఎ. వచ్చిందా! బావకప్పుడే బి ఎ రావడమేమిటి? అందులోనూ హై బి ఎ. " ఆశ్చర్యపోతూ అన్నాడు అప్పారావు.

కష్టంచి పనిచేసే తన భర్తకంత అకస్మాత్తుగా బి ఎ. ఎందుకొచ్చిందాని తల్లడిల్లుతున్న సుబ్బలక్ష్మి మాట్లాడలేదు.


ఏవమ్మా, మీవారు అప్పుడప్పుడూ హఠాత్తుగా పడిపోతుంటారా? అన్నాడు. అంతవరకూ మౌనంగా వున్న మీసాలతను

"ఇంతవరకెప్పుడూ ఆయనిలా పడిపోవడం జరగలేదండి!' అంది సుబ్బలక్ష్మి

"అమ్మా! అమ్మా! ఇతడేనమ్మా ఇందాక నాన్ననేదో అన్నాడు' వున్నట్టుండి చటుక్కున చెప్పాడు వెంకటేశు

ఏమిట్రా ఏమిటి ఏమన్నాడితను? అనుమానంగా మీసాలతన్ని చూస్తూ అడిగాడు అప్పారావు

వెంకటేశు ఒకటి రెండు క్షణాలపాటు తలగోక్కుని, ఏమిటేమిటో గబగబా అన్నాడు మావయ్యా! నేను సరిగ్గా విన్లేదు అప్పుడక్కడొకి రంగు రంగుల బూరలమ్మేవాడొస్తే చూస్తున్నాను- ఇంతలో నాన్న దబ్బున పడిపొయ్యారు నేను లబోదిబోమని ఏడుస్తుంటె - ఈ మీసాలతను, మరొకతను కలిసి



Saraswati Niketanam Acc. No. Vetapalem




## -ఎన్.టి.ఆర్. పవర్ కట్ చేసేసినాం!

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి- ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలే గాని బాధించకూడదు రసభరితంగా వుండాలే గాని అశ్లీలం కొట్టవచ్చి నట్లుండరాదు. కార్డు మీద మాత్రం రాయాలి ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి మీ పూర్తి చిరునామా ముఖ్యం. ప్రచురించిన రెంటికి రు 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదేతుది నిర్ణయం.

### 17-2-'90 లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి

చాలా మంది వెంటనే "రిపార్టీ"ల వర్షం కురిపించారు. కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం బహుమతులు పొందిన రెండూకాక- మరికొన్ని యిక్కడ వేశాము తతిమ్మా వారి "వాగ్బాణాలు" స్థలాభావం చేత వేయలేక పోయాం లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహపడక మళ్ళీ ప్రయత్నించండి. – ఎడిటర్

### "నా కత్తి నాకు ముఖ్యం...అదిలేందే పార్లమెంటులోకి రాను"

* రు. 25 బహుమతి పొందిన రిపార్టీ:

"మహాశయా! మీలాంటి వారు అక్కడ ఉపయోగించాల్సింది కత్తి కాదు 'సుత్తి!' "

-వేదుల నరసింహశర్మ (శంఖవరం)

* రు. 15 బహుమతి పొందిన రిపార్టీ:

"అయితే సభ్యులెవరూ తిరుపతి వెళ్లక్కర్లేదంటారు!"

-వి. వెంకటేశ్వరరెడ్డి (నెల్లూరు)

### మరి కొన్ని వాగ్బాణాలు

"'బోఫోర్స్ గన్' వుందిగా చాలదా!"

-ఎం. సుధాకర్ (విజయవాడ)

"నానెత్తి నాకూ ముఖ్యం...హెల్మెట్ లేందే నేనూరాను!"

-మణి స్టూడియో (నంద్యాల)

### లక్కీ పేర్లు:

ఎల్. ఫణీంద్రనాథ్ (ధర్మవరం), వి. అప్పారావు (నాపడా), కె. శ్రీవాణి (గుళ్లపల్లి), జి.యు.ఎం. నాగేంద్రన్ (తణుకు), మాధవ్ (హైదరాబాద్), రవి (వరంగల్), కె.ఎస్. మాచన్న (తాళ్లపూడి), ఆర్. పురుషోత్తం (కలకోట), జి. సత్యసాయి (ఇందుపల్లి), డి. సత్యనారాయణ (పాత మంగళగిరి).

## భీమారావుకి బి. పి. వచ్చింది

నాన్నను ఇక్కడకు తీసుకొచ్చి, మీ పెద్దాళ్ళని ఎల్చుకు రమ్మని నాతో చెప్పారు' అన్నాడు

మరింకొకతనేమయ్యాడురా" అన్నాడు అప్పారావు

అటూ ఇటూ చూసి పెదవి విరిచాడు వెంకటేశు

అతను వెళ్ళిపోయాడు లెండి' ఇప్పుడతనో పనేమిటి మీకు" అన్నాడు మిసాలతను

నిజమే అతనో పనేం లేదు అసలు పనంతా మీతోనే వుంది' చెప్పండి మా బావగార్ని మీరేమన్నారు" కోపంగా అన్నాడు అప్పారావు

ఏమిటండి మీ మాటలు" ఏదో పుణ్యానికి పోతే పాపం ఎదురైందన్నట్టుగా వుంది' ఆయన్ని నేనేమంటానండీ" అసలెందుకంటానంటారు" అన్నాడతను తెల్లబోతూ

మీరేదో అన్నారని మావాడు చెబుతున్నాడు ఏమన్నారో మర్యాదగా చెప్పండి' లేకపోతే ఎలా చెప్పించాలో నాకు తెలుసు" అన్నాడు కళ్ళెర్రజేసి అప్పారావు

సుబ్బలక్ష్మి కూడా అతడి వైపు అనుమానాస్పదంగా చూస్తూ ఆయన కావేశం కలిగించే మాటలేవో మీరనే వుంటారు' లేకపోతే అంత అకస్మాత్తుగా ఎందుకు విరుచుకు పడిపోతారు' మీరు నిజం చెప్పకపోతే పోలీసు కంప్లైంట్ ఇవ్వాల్సి వస్తుంది' అంది హెచ్చరిస్తున్నట్టుగా

ఇదెక్కడ లేనిపోని గొడవండీ నాకు" మా ఇంటి ఇల్లాలి మీద ఒట్టేసి చెబుతున్నాను నిజంగా నేనేమీ అన్లేదండి ఏదో సంచీ చేత బట్టుకొని ఈయన నా కొట్టు దగ్గరికొచ్చారు- కేజీ కేజీ కలో ఎంతన్నారు" పది రూపాయలన్నాను - టమోటా లెంతన్నారు' పన్నెండన్నాను.- ఆ గాకరకాయ లెంతన్నారు' ఇరవై అన్నాను- ఇరవయ్యా ఇరవయ్యా అంటూ విరుచుకు పడిపోయారండి నాకు మతిపోయి - వెంటనే మావాడి సాయంతో ఈయన్నీ ఆస్పత్రికి తీసుకొచ్చాను

మిసాలతను చెప్పడం ఆపి 'ఇందులో నా తప్పేముందో చెప్పమన్న'ట్టుగా సుబ్బలక్ష్మి, అప్పారావుల వైపు చూశాడు

సారీ. గురూగారూ మిమ్మల్ని అపార్థం చేసుకున్నాం- సంసారం గొడవ పట్టించుకోని మా బావగారిది, సామాన్యుడికి బి పి వచ్చేలా పెరుగుతున్న ధరలది, ధరలెంతగా పెరుగుతున్నా పట్టించుకోని ప్రభువులదే తప్పు ఇందులో మీ తప్పెంత మాత్రం లేదు" అంటూ బెడ్ మీదున్న బావగారి వైపు జాలిగా చూశాడు అప్పారావు

రాకరాక బజారుకొచ్చి బి పి కొని తెచ్చుకున్న భీమారావుని చూస్తూ మళ్ళీ కళ్ళనీళ్లు పెట్టుకొంది సుబ్బలక్ష్మి

○